# తెలుగు విభాగం ప్రణాళిక: 2020-2021

1. అకాడమిక్ ప్రణాళిక రూపొందించడం జరిగింది.

2. ఈ విద్యాసంవత్సరంలో వచ్చిన విద్యార్థులలో లోపాలను గుర్తించాలి. భాషణం నైపుణ్యాలలో వారికుండే లోపాలను గుర్తించాలి.

3. ముఖ్యంగా లేఖనం ద్వారా వారు వ్యక్తీకరించే అంశాలను దృష్టిలో ఉంచుకొని శాస్త్రీయమైన పారిభాషిక పదాలను మౌలికంగా వారు నిర్వహించిన ప్రాంతంలోని మాండలిక పదాలను ఎక్కువగా వాడకుండా ఆ విషయం స్పష్టంగా అర్థమయ్యేలా రాయడానికి వారి లోపల లేకుండా నైపుణ్యాన్ని పెంపొందించాలి.

4. చక్కని చేవ్రాలు ఉంటేనే ఆకర్షణీయంగా ఉండి విషయంలో స్పష్టత వల్ల చదువే వారిలో అర్థ గ్రహణకు అవకాశం ఉంటుంది.

5. పాఠ్యప్రణాళికలో ఉన్న అంశాలను ఆ పాఠ్యాంశం ఎందుకు వారికి కేటాయించబడింది వివరించాలి.

6. ప్రక్రియ పరంగా ఆ పాఠ్యాంశం ఏ ప్రక్రియలో ఉందో సాహిత్యంలో ఆ ప్రక్రియకు ఉన్నటువంటి ప్రాధాన్యమేమిటో విద్యార్థులకు తెలియపరచి అలాంటి రచనా ప్రక్రియలో సాహిత్యంలో వచ్చినటువంటి వాటి పట్ల విద్యార్థులకు ఆసక్తి కలిగించాలి.

7. ఆ ప్రక్రియకు సంబంధించిన అంశాలలో ఇప్పటివరకు తెలుగు సాహిత్యం గురించి జరిగిన పరిశోధనలో ఎలాంటి పురోగతి సాధించిన విద్యార్థులకు వివరించాలి.

8. సామాజిక అవసరాలకు అనుగుణంగా విద్యార్థులలో నైతిక విలువలు పెంపొందించే అంశాలు పాఠ్య అంశాలలో ఎక్కడెక్కడ ఉన్నాయో వాటిని ప్రత్యేకించి వివరించే విద్యార్థుల్లో సత్ప్రవర్తనను అలవడేలా చేయాలి.

9. పత్రికలను చదువుతున్నప్పుడు విద్యార్థుల్లో తెలుగుకు సంబంధించిన పదాలకు అర్థాలను తెలుసుకునేలా ప్రోత్సహించాలి. పత్రికలలో నుండి కొన్ని ఉదాహరణలను చూపించి వారికి పత్రిక చదవడానికి ఆసక్తిని కలిగిస్తూ అందులో తెలుగు భాషలో ఉపయోగిస్తున్న అంశాలను ఆసక్తిగా పరిశీలించే విధంగా చేయాలి.

10. తెలుగు విభాగానికి సంబంధించిన B.A. B.Sc, B.COM ప్రథమ, ద్వితీయ సంవత్సరాల లో విద్యార్థులకు సెమిస్టర్ విధానంలో పరీక్షలు 80 మార్కులుమరియు ఇంటర్నల్ కు 20 మార్కులు ఉంటాయి. ప్రతి సంవత్సరంలో రెండు పరీక్షలు నిర్వహించడం జరుగుతుంది.

11. ప్రశ్న పత్రాల విశ్లేషణ విద్యార్థులకు చేయాలి. ఎందుకంటే అటువంటి విషయాన్ని ఏ రకంగా ప్రశ్నలడిగితే విద్యార్థులు జవాబులు రాయాలో వారికి అవగాహన కలిగించాలి.

12. అలాగే సాహిత్యానికి సంబంధించిన వివిధ కార్యక్రమాలు నిర్వహించాలి విద్యా విధానం పోటీలు వ్యాసరచన పోటీలు పుస్తక సమీక్షలు మొదలైనవి నిర్వహించాలి.

13. అలాగే విద్యార్థులు పాస్ అయ్యే విధంగా సులభ గ్రాహ్యం గా ఉండే అంశాలతో జవాబు రూపొందించి అవసరమైతే డిజిటల్ రూపంలో వాట్సాప్ లో వారికి అందించాలి